సాక్షి తిరుపతి

గురువారం । 21 । సెప్టెంబర్ । 2023

I



తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్‌గా రెచ్చిపోతున్న కేటుగాళ్లను చంద్రగిరి పోలీసులు కటకటాలకు పంపారు. - IIలో



వెళ్లిరా వినాయక!

తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. - IIలో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	25
చిత్తూరు	33	24
తిరుమల	29	21
గూడూరు	36	27
నగరి	34	25

న్యూస్‌రీల్

గరుడ సేవకు టూవీలర్స్‌కు అనుమతి నిరాకరణ

తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 22న గరుడ సేవను దృష్టిలో ఉంచుకుని 21 సాయంత్రం 6 గంటల నుంచి 23వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి పాత చెక్ పాయింట్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వొద్దు

తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ సేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని తెలిపింది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు సెప్టెంబరు 21న తిరుమలకు చేరుకుంటాయి.

గరుడ సేవకు రెట్టింపు సర్వీసులు

తిరుపతి అర్బన్: తిరుమల బ్రహ్మోత్సవాల్లో గరుడోత్సవాన్ని పురస్కరించుకుని రెట్టింపు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు డీపీటీఓ చెంగల్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఆమేరకు కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీన తిరుపతి నుంచి తిరుమలకు 3,072 ట్రిప్పులు తిప్పినట్లు వెల్లడించారు.

నిమిషానికి రెండు బస్సులు

గరుడ సేవకు ప్రతి నిమిషానికి రెండు బస్సు ల చొప్పున నడుపుతామని డీపీటీఓ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో సాధారణ రోజుల్లో నిమిషానికి ఒక్క సర్వీస్ చొప్పున రోజుకు 3,930 ట్రిప్పులు, అదే గరుడోత్సవం రోజున నిమిషానికి రెండు సర్వీసుల చొప్పున 5,456 ట్రిప్పులు తిప్పుతామని ఆయన స్పష్టం చేశారు.



ముత్యపు పందిరిపై శ్రీమన్నారాయణుడు





సింహ వాహనంపై యోగనృసింహుడు



ముత్యాల రేడు

- అంగరంగ వైభవంగా తిరుమలేశుడి బ్రహ్మోత్సవం
- ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరిపై విహారం
- స్నపన తిరుమంజనంలో సేద తీరిన ఉత్సవమూర్తులు
- కోలాహలంగా సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుమల: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు బుధవారం ఉదయం యోగనృసింహుడిగా సింహ వాహనంపై, రాత్రి శ్రీమన్నారాయణుడి అలంకరణలో ముత్యపు పందిరి వాహనాలపై ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. మధ్యాహ్నం పూటకో వాహనంలో ఊరేగుతూ అలసిన స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి స్నపన తిరుమంజనంలో సేద తీరారు. ఆ తర్వాత ఆలయం వెలుపల కొలువు మండపంలో వెయ్యి నేతి దీపాల వెలుగులో స్వామివారు శ్రీమన్నారాయణుని రూపంలో ఊయలూగుతూ కనువిందు చేశారు.

సాంస్కృతిక వైభవం

రాత్రి ముత్యపుపందిరి వాహన సేవకు భక్తులు పోటెత్తారు. వాహన సేవల ముందు కోలాటాలు, చెక్క భజనలు, భజన బృందాలు, వివిధ వేషధారణలు, ఉడిపి వాయిద్యం, కేరళ చండీ నత్యం, మహారాష్ట్ర కళాకారుల డోలు వాయిద్యాల కోలాహలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాకారుల అభినయం, వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది.

ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

సింహ వాహనసేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు. ఇందులో యజెళ్ల శ్రీరాములు చౌదరి రచించిన 'అనుభవ పశువైద్య చింతామణి', కేఎస్.మోహన్‌కుమార్ రచించిన 'వేదాంతదేశిక - ఎ మల్టీస్కిల్డ్ మేనేజర్, ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి రచించిన తరి గొండ వెంగమాంబ వేంకటాచల్ కీ మహిమా ఉన్నాయి.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్, ఈఓ

భక్తుల ఆనందం

గ్యాలరీల్లోని భక్తులకు ప్రయోగాత్మకంగా సుపథం నుంచి అనుమతించి ముత్యపు పందిరి వాహన సేవ దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈఓ ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సింహ వాహన సేవలో టీటీడీ చైర్మన్, ఈఓ

సింహ వాహన సేవలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈఓ ధర్మారెడ్డి పాల్గొని తన్మయత్వం చెందారు. అనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన చిన్నారులకు జియో ట్యాగులను కట్టారు.

కళ..భళా

ఉదయం సింహ వాహనసేవలో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.



ఉగ్రసింహుడు!



ట్యాగులు కడుతున్న టీటీడీ చైర్మన్



కళాభివందనం



కళాకారులతో టీటీడీ చైర్మన్ భూమన, ఈఓ ధర్మారెడ్డి

అనుగ్రహ నరసింహుడు

- సింహ, ముత్యపు పందిరిపై అనంతతేజోమయుడు
- తుమ్మలగుంటలో అంగరంగ వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు
- ఆకట్టుకుంటున్న కళాకారుల విన్యాసాలు
- వాహన సేవల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు

తిరుపతి రూరల్: తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన బుధవారం ఉదయం అనంత తేజోమూర్తి అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఉదయం యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనంపై, రాత్రి మురిపాల ముకుందుడిగా ముత్యపు పందిరి వాహనంలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అశ్వాలు, వృషభాలు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ అంగరంగ వైభవంగా సాగింది. సింహ, ముత్యపు పందిరి వాహనధారుడైన శ్రీవారికి భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, బాల వినాయక కమిటీ చైర్మన్ హర్షిత్‌రెడ్డి, ఈఓ సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.



ముత్యపు పందిరి వాహన సేవకు పోటెత్తిన భక్తులు

కల్యాణ వెంకన్న సేవలో పల్లె ప్రజలు

తుమ్మలగుంటలో జరిగే కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో పల్లె ప్రజలు భాగస్వామ్యులు అవుతున్నారు. ప్రతి వాహన సేవకు స్వామి వారికి సారెను సమర్పించేందుకు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా ఆయా గ్రామాల నుంచి తుమ్మలగుంటకు విచ్చేస్తున్నారు. వారికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఉదయం జరిగిన సింహ వాహన సేవలో తిరుచానూరు, ముండ్లపూడి, పాడిపేట, కుంట్రపాకం, తనపల్లి, బ్రాహ్మణపట్టు, పానకం, పాతూరు, కొత్తూరు, వేమూరు గ్రామాల ప్రజలు, రాత్రి పాకాల మండలానికి ప్రజలు సారెను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వాహనసేవల్లో కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



ముత్యపు పందిరిలో కొలువుదీరిన కల్యాణ వెంకన్న

ముత్యపు పందిరిపై మురిసిన కల్యాణ వెంకన్న

బుధవారం రాత్రి ముత్యపు పందిరి వాహన సేవలో తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వామి దర్శనం చేయించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు నరసప్ప, యశ్వంత్ పాల్గొన్నారు.



సింహ వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు



ఎస్పీతో ఆలయ ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి



కళాబృందాల ప్రదర్శన

ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలి



ఫిష్ ఆంధ్రా హబ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, మేయర్, డెప్యూటీ మేయర్

తిరుపతి మంగళం/తిరుపతి అర్బన్: ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి-కరకంబాడి రోడ్డులోని శ్రీరాంనగర వద్ద ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా లాంజ్ (చేపల అమ్మకం, రెస్టారెంట్)ను బుధవారం ఆయన నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషతో కలిసి ప్రారంభిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిలో రాష్ట్రంలోనే మొదటి ఫిష్ ఆంధ్రా లాంజ్‌కు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. జిల్లాలో 75 కి.మీ సముద్ర తీర ప్రాంతం, 70 వేల మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. ఆక్వాసాగు 2,381 హెక్టార్లకుపైగా ఉందని తెలిపారు. తలసరి ఆక్వా ఉత్పత్తుల వినియోగం 7 కిలోలుగా ఉందన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఏపీలోని ఆక్వా రైతులు డొమెస్టిక్ వినియోగాన్ని కూడా పెంచుకోవాలని సూచించారు. లబ్ధిదారు భావనజ్యోతి మాట్లాడుతూ మహిళా కోటా కింద ఫిష్ ఆంధ్రా లాంజ్ మంజూరు చేశారని తెలిపారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసనాయక్, ఎల్‌డీఎం. సుభాష్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ యాసిన్ బాషా, కమిటీ సభ్యులు కిరణ్‌కుమార్, ఎస్వీయూ ఆక్వాకల్చర్ హెడ్ నాగజ్యోతి, డీపీఎం ధనుంజయ్, వీఎఫ్‌ఏ సునీల్‌కుమార్, హబ్ ఆపరేటర్ రాజారెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి గొడుగుల ఊరేగింపు

పిచ్చాటూరు: పిచ్చాటూరులో బుధవారం సాయంత్రం శ్రీవారి గొడుగులను ఊరేగించారు. చెన్నైలోని తిరునింద్రయూర్ శ్రీమద్ రామానుజాచార్యుల నిత్య కైంకర్య ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా తిరుమల శ్రీవారి గరుడ సేవకు గొడుగులు సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా బుధవారం పిచ్చాటూరు శ్రీమలయపెరుమాల్ ఆలయానికి గొడుగులు చేరుకున్నాయి. స్థానిక సర్పంచ్ కేజీ.రోస్ రెడ్డి సమక్షంలో ఆలయానికి గొడుగులను సమర్పించారు. అక్కడి నుంచి శ్రీవారి గొడుగులు ఊరేగింపుగా బజారు వీధి, టూటౌన్ మీదుగా ఊరి చివర ఉన్న సాయిబాబ ఆలయం వద్దకు చేరుకున్నాయి. ఊరేగింపులో గొడుగుల వెంట వచ్చిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని భక్తులు దర్శించుని మొక్కులు తీర్చుకున్నారు.



ట్రస్టు నిర్వాహకుల నుంచి గొడుగులు స్వీకరిస్తున్న సర్పంచ్ రోస్‌రెడ్డి

క్లుప్తంగా

ఆర్టీసీ బస్టాండులో రూ.లక్ష నగదు అపహరణ

నాయుడుపేట టౌన్: నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు వద్ద బుధవారం ఓ వ్యక్తి జేబులోంచి రూ.లక్ష నగదు అపహరణకు గురైంది. ఈ విషయమై బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతిలోని ఓ త్రీస్టార్ హోటల్‌లో పర్చసింగ్ విభాగంలో పనిచేస్తున్న కిరణ్ బుధవారం తిరుపతి నుంచి నెల్లూరుకు ఆర్టీసీ బస్సులో బయలు దేరాడు. అతని ప్యాంటు జేబులో రూ.లక్ష నగదు పెట్టుకుని వెళుతున్నాడు. బస్సు నాయుడుపేట ఆర్టీసీ బస్టాండులో నిలపడంతో కిరణ్ సిగరెట్ తాగేందుకు కిందకు దిగాడు. తిరిగి బస్సు ఎక్కుతుండగా ఇద్దరు వ్యక్తులు కిరణ్‌ను తోసుకుంటూ బస్సు ఎక్కారు. ఆపై గూడూరు సమీపం వరకు వెళ్లేసరికి జేబులో ఉన్న నగదు కనిపించలేదు. గుర్తు తెలియని ఆ ఇద్దరు వ్యక్తులు నాయుడుపేటలోనే దిగేసినట్లు గుర్తించి బాధితుడు లబోదిబోమన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

స్పందన ఫిర్యాదుపై విచారణ


విచారణ చేపడుతున్న డీపీఓ రాజశేఖర్‌రెడ్డి

వరదయ్యపాళెం: మండలంలోని ఇందిరానగర్ పంచాయతీలో గత సర్పంచ్ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై విచారణ చేపట్టాలని సివిల్ సిటిజన్ రైట్స్ సంస్థ అధ్యక్షుడు గుత్తి త్యాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీపీఓ రాజశేఖర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ఈనెల 30వ తేదీ లోపు అర్జీదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.


వినాయకసాగర్ వద్ద నిమజ్జన కోలాహలం


జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై!


బై..బై గణేశా: నిమజ్జన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన, మేయర్ శిరీష

వెళ్లిరా వినాయక!

- తిరుపతిలో అట్టహాసంగా వినాయక నిమజ్జనం
- పూజలు నిర్వహించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మూడో రోజు బుధవారం నిమజ్జనం చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలిసి పూజలు నిర్వహించి నిమజ్జనానికి విగ్రహాన్ని తరలించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ నిమజ్జనానికి వినాయక సాగర్ వద్ద చక్కటి ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదాన్ని ఈ ఏడాది మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ జనార్దన్‌రెడ్డి వేలంలో రూ.8 లక్షలకు దక్కించుకున్నారని తెలిపారు. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరేంద్రనాథ్, నారాయణ, కోటేశ్వరమ్మ, దూది కుమారి, ఉపప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కేఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్‌రెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, నాయకులు దేవదానం, వెంకటమునిరెడ్డి, తలారి రాజేంద్ర, అమరనాథ్ రెడ్డి, దాసం ప్రసాద్‌రాజు, దుర్గ నారాయణరెడ్డి పాల్గొన్నారు.


గణనాథా..సెలవిక


క్రేన్ సహాయంతో నిమజ్జనం


వినాయక సాగర్‌లో నిమజ్జనం చేస్తూ..


నిమజ్జన రద్దీ


గణపతిబొప్పా మోరియా!

చెరువులో పడి యువకుడి మృతి


మృతి చెందిన కార్తీక్

పాకాల: ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని ఊట్లవారిపల్లి చెరువు వద్ద బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం.. తిరుపతి శివజ్యోతీ నగర్‌కు చెందిన రంగారావు కుమారుడు కార్తీక్(16) ఒంగోలులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం కార్తీక్ పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, ఊట్లవారిపల్లి దళితవాడలో తన స్నేహితుడి ఇంటికి వచ్చాడు. బుధవారం మధ్యాహ్నం కార్తీక్, అతని స్నేహితుడు ఇద్దరూ కలిసి గ్రామానికి ఆనుకుని ఉన్న చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లారు.దీ క్రమంలో ప్రమాదవశాత్తు కార్తీక్ కాలు జారీ చెరువులో పడి మృతిచెందాడు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో 41 కుటుంబాల చేరిక


దక్కిలి: టీడీపీలో నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

దక్కిలి: మండలంలోని నాయుడుపాళెం గ్రామానికి చెందిన 42 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరి వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కష్టపడి పనిచేస్తామని చెప్పారు. ఎంపీపీ రాజశేఖర్, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారు వీరే

నాయుడపాళెంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో కోళ్లపూడి వెంకటేశ్వర్లు, హరి, శివకుమార్, శివశంకర్, ఎస్. మహేష్, డీ. సుబ్బారావు, వెంకటస్వామి, రమేష్, పెంచలరత్నం, సుబ్రమణ్యం, బలరామయ్య, శ్రీనివాసులు, రాఘవయ్య ఉన్నారు.

గూడూరులో నకిలీ రైల్వే డీఎస్పీ అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు రూరల్: గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో కొద్దిరోజులుగా తాను సదరన్ రైల్వేలో డీఎస్పీ అంటూ హల్‌చల్ చేసిన వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. గూడూరు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆ వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, ఇనమనమెల్లూరు గ్రామానికి చెందిన మందా నాగరాజు ఆరు నెలలుగా గూడూరు ప్రాంతంలో నివాసం ఉంటూ తాను సదరన్ రైల్వేలో డీఎస్పీ అని నమ్మబలికాడు. ఈ క్రమంలోనే ఓ సెటిల్‌మెంట్‌కు సంబంధించి కొండంరెడ్డి రమేష్‌రెడ్డి అలియాస్ రాజారెడ్డిని కిడ్నాప్ చేసి కారులో తీసుకెళ్లి బాండ్ పేపర్‌పై బలవంతంగా సంతకాలు పెట్టించాడు. పది రోజుల్లో రూ.10 లక్షలు ఇవ్వకపోతే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించాడు. దీంతో బాధితుడు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వెళ్లి నాగరాజును విచారించగా నకిలీ డీఎస్పీ అని తేలింది. ఈ మేరకు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో గూడూరు సొసైటీ ప్రాంతానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతని నుంచి రూ.1.5 లక్షలు వసూలు చేశాడు. నిందితుడు నాగరాజు రైల్వేలో లోకోపైలట్, ఆర్‌పీఎఫ్ డీఎస్పీ అని చెప్పుకుంటూ గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు వలవేశాడు. రైల్వే డిపార్ట్‌మెంట్‌లో టీసీ, క్లర్క్ వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని మభ్యపెట్టి వారి నుంచి సుమారు రూ.30 లక్షల వరకు వసూలు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఇతనిపై ఒంగోలు 1 టౌన్‌లో 2021లో చీటింగ్ కేసు నమోదైందన్నారు. నకిలీ రైల్వే డీఎస్పీ నుంచి నకిలీ యూనిఫాం, నకిలీ ఐడీ కార్డులు, వైర్‌సెల్ సెట్, నకిలీ రైల్వే పోలీసు క్యాప్, ఫైబర్ లాఠీ, 5 సెల్‌ఫోన్లు, పల్సర్ బైక్, ల్యాప్‌టాప్, నకిలీ రైల్వే మెడికల్ ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, నకిలీ రైల్వే ఆర్‌ఆర్‌బీ సెలెక్షన్ సర్టిఫికేట్, రూ.1.9లక్షల నగదుతోపాటు రూ.7లక్షలు విలువ చేసే 2 ఖాళీ స్థలం డాక్యుమెంట్లను సీజ్ చేశారు. సమావేశంలో పట్టణ సీఐ హజరత్‌బాబు, ఆర్‌పీఎఫ్ సీఐ లక్ష్మణరావు, ఏఎస్ఐ సీకెఎస్ రావు, ఒకటో పట్టణ ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629

■ డైరెక్ట్ ఫైనల్ ఇయర్: BA, B.Com, B.Sc, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, 10th, Inter, APOSS ద్వారా పాసయ్యే అవకాశం. Maruthi Academy, Tirupati. Cont: 90320 30146, 147

DISTANCE EDUCATION

■ Nagarjuna University Authorised Study Centre Distance Education, Admissions Groups: B.A, B.Com, M.A, M.Com, Last Date: 30.09.2023, Contact: 99592 92981.

■ ఒకే సం.లో 10వ తరగతి/ఇంటర్మీడియట్. కేవలం 5 పేపర్లతో పూర్తి చేసుకునే అవకాశం.(MPC, BiPC, MBiPC, CEC), Exams: March 2024, ✆ 8247457565.

FREE TRAINING

■ పేద అమ్మాయిలకు, హైదరాబాద్, కూకట్‌పల్లిలో, HR+మీడియా+ డిజిటల్+ కంప్యూటర్‌లో 120రోజ్ ఫ్రీ ట్రైనింగ్+ఫ్రీ-వసతి+ఫ్రీ-ప్లేస్‌మెంట్+భవిష్యత్తు+ఆదాయం. Q: డిగ్రీ+ స్మార్ట్ ఫోన్ మస్ట్. ఫోన్ : 9908743808

ONE SITTING

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

■ ఇంటర్ MPC / BiPC / MEC / CEC APOSS (One Sitting) ద్వారా పాసయ్యే అవకాశం. ATN's Academy, S.D.Road, Tirupati, 8125432977, 9182769667.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
Contact
9705444178
951602970

Real Estate

CONSTRUCTION

■ తిరుపతి పరిసర ప్రాంతాలలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్క్ చేయబడును. లేబర్ కాంట్రాక్టు మరియు మెటీరియల్ కాంట్రాక్టు వర్క్, వాస్తు ప్రకారం, నాణ్యమైన మెటీరియల్లో గృహ నిర్మాణం చేసి ఇవ్వబడును. 7093669939.

FLATS FOR SALE

■ తాజ్ హోటల్ తనపల్లి జంక్షన్ కు అతి సమీపంలో 42 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ అమ్మకం నకు కలవు. చంద్రగిరి బైపాస్ రోడ్డు, గణేష్ నగర్, తిరుపతి.9515123469, 7013564652.

■ 2 BHK, 3 BHK Flats with N/F, E/F Near Guestline Hotel, Tirupati, Book before 20.09.2023 for Rs. 4199 /- with Wood Work. ✆ 8790195605.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ Gamgana Flutures కంపెనీలో కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఆర్థిక ఆదాయం పొందే గొప్ప అవకాశం, డైలీ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, Dont Miss సంప్ర: 7396065388

Wanted

■ క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీ నందు 28 మంది స్త్రీ/పు లకు ఉద్యోగాలు, జీ. 14,000+DA 6000+ఫ్రీ రూం, అ:7th to డిగ్రీ, పాస్/ఫెయిల్, సింధూ ప్రమోషన్స్,K.K.బిల్డింగ్, 9908566508.

■ తిరుపతిలోని ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Salaries + Incentives కలవు. సంప్ర: 9000387907

■ Need M/F Telecallers, Age: 30 yrs. below, Sal: 7K-12K, Tirupati, Phone : 9121126821

■ Wanted 1.Experienced Car Drivers for Tata Showroom Salary Rs 15000 plus Incentive, 2.Good Experienced Senior Accountant. Vijayabharathi Automobiles Pvt Ltd., Tata Car Showroom Tirupati, ✆ 9866196669.

■ ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ నందు పనిచేయుటకు Date Entry ఆపరేటర్ (స్త్రీలు) కావలెను. Qua: డిగ్రీ. సంప్ర: పెద్దకాపు స్ట్రీట్, తిరుపతి. ✆ 7331146199

■ Wanted Bank Field Verification Executives Locations: Punganur, Palamaneu, Madanapalle, Thambalapalle, V.Kota, Satyavedu.Cont:7288803402,7793910928.

■ మేనేజర్లు / సూపర్ వైజర్లు కావలెను. చిత్తూరు, మదనపల్లి మునిసిపాలిటీ (Clap Programme) నందు చెత్త సేకరణ ఆటో లను పర్యవేక్షించేందుకు అనుభవం గల వారు కావలెను. ✆ 89779 37517, 89781 11397

■ రాఘవ ఆటోఫైనాన్స్ నాయుడుపేట నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ & బిజినెస్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్రదించండి : 99691 84121.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736926.

■ హస్పటల్స్ కాదు: VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ. 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995385999

■ MS కంపెనీ నందు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ఫిమేల్, Qly: 10th, జీతం: 16,000-18,000, Ph: 9989923178/ 7075227337

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం: 18K. హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే దానికి ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

- పగలు, రాత్రి తేడా లేకుండా దొంగతనాలు
- తనిఖీల్లో ఇద్దరు గజ దొంగలను పట్టుకున్న చంద్రగిరి పోలీసులు
- 340 గ్రాముల బంగారు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ యశ్వంత్


స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న డీఎస్పీ యశ్వంత్, సీఐ రాజశేఖర్

చంద్రగిరి: తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్‌గా రెచ్చిపోతున్న కేటుగాళ్లను ఎట్టకేలకు చంద్రగిరి పోలీసులు కటకటాలకు పంపారు. ఇద్దరు గజ దొంగలను అదుపులోకి తీసుకుని భారీగా బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని తొండవాడ సమీపంలో బుధవారం పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో సీఐ రాజశేఖర్‌తో కలిసి వాహన తనిఖీలు చేపట్టారని, ఈ క్రమంలో తొండవాడ బస్‌స్టాప్ వద్ద అనేక కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న పీలేరుకు చెందిన ఒంటిపులి శ్రీనివాసులు, పాకాలకు చెందిన వేమూరి పాపయ్య నాయుడును అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. నిందితులను విచారించగా తిరుపతి రూరల్, చంద్రగిరి, తిరుచానూరు, నారాయణవనం, పిచ్చాటూరు పరిసరాల్లో దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైందని తెలిపారు.

నిందితులపై కేసులు

దొంగతనాల్లో పట్టుబడిన నిందితులపై తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అనేక కేసులు నమోదైనట్లు డీఎస్పీ తెలిపారు. ఇందులో వేమూరి పాపయ్య నాయుడు 1999 నుంచి దొంగతనాలకు పాల్పడుతుండగా.. ఇతనిపై సుమారు 90కి పైగా కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటికే పాకాల పోలీసు స్టేషన్‌లో అతనిపై డీసీ షీట్ ఉన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఒంటిపులి శ్రీనివాసులుపై సుమారు 50కి పైగా కేసులు ఉన్నాయని తెలిపారు. ఇద్దరూ కలిసి ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతుంటారని వెల్లడించారు. దొంగతనం చేసిన వస్తువులను తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల్లోకి వెళ్లి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. చంద్రగిరిలో కూడా ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించినట్టు పేర్కొన్నారు.

ఆభరణాల స్వాధీనం

నిందిల నుంచి సుమారు రూ.17 లక్షల విలువైన 340 గ్రాముల బంగారు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు. గజదొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బంది ప్రసాద్, గోపి, విశ్వనాథం, మునిరత్నం, పురంధర్, మునిశేఖర్, ప్రభాకర్‌కు రివార్డులను అందజేశారు. ఎస్ఐ హిమబిందు పాల్గొన్నారు.

అవయవ దాత కుటుంబానికి చేయూత

- సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5 లక్షలు, శ్రీసిటీ రూ.50 వేలు పంపిణీ


కీర్తి తల్లిదండ్రులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: అవయవాల దానంతో ఏడుగురి ప్రాణాలు కాపాడిన కీర్తి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం ఉదయం కీర్తి స్వగ్రామమైన మండలంలోని రామాపురం దళితవాడకు చేరుకున్న ఆయన అవయవ దాత చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రూ.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కీర్తి తల్లిదండ్రులకు అందజేశారు. కీర్తి రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయ్యి తన అవయవాలతో ఏడుగురికి ప్రాణం పోసిందన్నారు. కీర్తి కుటుంబం కడు పేదరికంలో ఉందని, ఆమెకు ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు ఉన్నారని, వారి చదువుల బాధ్యత తమదని తెలిపారు. అలాగే ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగం ఇప్పిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఇదిలావుండగా శ్రీసిటీ యాజమాన్యం కీర్తి కుటుంబానికి రూ.50 వేల చెక్కును అందజేయగా.. శ్రీసిటీ ఎండీ రవిసన్నారెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కేవీ.చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ.భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, శోభన్, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, రామగిరి ఆలయ చైర్మన్ వెంకటేశులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయానికి అనుగుణంగా జాతర


తాంబూలం పంపిణీ చేస్తున్న వెంకటగిరి రాజా కుటుంబీకులు

- అమ్మవారి జాతర నిర్వహణకు రాజాల అనుమతి
- భక్తిపారవశ్యంతో తొలి చాటింపు

వెంకటగిరి రూరల్: వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మతల్లి జాతర నిర్వహణ సంప్రదాయానికనుగుణంగా కొనసాగించాలని వెంకటగిరి రాజా కుటుంబీకులు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ.సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. పోలేరమ్మతల్లి జాతర నిర్వహణకు సంబంధించి వెంకటగిరి రాజా ప్యాలెస్‌లోని బొడ్డుపైగా మండపంలో బుధవారం జాతర నిర్వాహకులు (పనిబాటల వాలు)లకు తాంబూలం అందించగా.. రాజా కుటుంబీకులు సర్వజ్ఞ యాచేంద్ర పనిబాపనవాలకు తాంబూలం పంపిణీ చేశారు. అనంతరం బుధవారం రాత్రి జాతర నిర్వహణకు మొదటి చాటింపు వేశారు. ఈ సందర్భంగా ఎస్వీబీసీ చైర్మన్ మాట్లాడుతూ వెంకటగిరిలో పోలేరమ్మతల్లి జాతర గతంలో వెంకటగిరిలో కలరా, మసూచి వంటి వ్యాధులు సోకినప్పుడు తమ మునితాత అయిన రాజాగోపాలకృష్ణ యాచేంద్ర సీతల యాగం చేయించి వెంకటగిరిలో గమిడిరాళ్ల ఏర్పాటు చేసి జాతర నిర్వహించారని, అప్పటి నుంచి వెంకటగిరి సుభిక్షంగా ఉందన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జీఓ విడుదల చేశారని, దీనికి కృషి చేసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి జాతరకు 15 రోజుల సమయం ఉందని, ఈ మేరకు ప్రజలు అంతా ఏకమైన వైభవోపేతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్ల పూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జీ.ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, ఆలయ ఈఓ శ్రీనివాసులు రెడ్డి, జాతర నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.